TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 20 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 161 తెలుగువారి పత్రిక..... మీ కోసం

స్టాక్ మార్కెట్‌లో లాభాల తగ్గుదల అందుకే

మంత్రి నిర్మలా సీతారామన్

తెలంగాణ మంజీరా అక్టోబరు 19

ద్రవ్యలభ్యత పెరగడం, సులువుగా మార్కెట్ నుంచి తప్పుకోగలిగే అవకాశం ఉండటంతో భారత స్టాక్ మార్కెట్‌లో కొంత వరకూ లాభాలు తగ్గుతున్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా తెలిపారు.స్టాక్ మార్కెట్‌లో లాభాల తగ్గుదల అందుకే: మంత్రి నిర్మలా సీతారామన్ఇంటర్నెట్ డెస్క్: స్టాక్ మార్కెట్‌లో లాభాల తగ్గుదలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ద్రవ్యలభ్యత పెరగడం, మార్కెట్ నుంచి మదుపర్లు సులువుగా తప్పుకోగలిగే అవకాశం ఉండటంతో కొంత వరకూ లాభాలు తగ్గుతున్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి తాజాగా ఈ వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో లాభాలు తగ్గినా దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు మాత్రం బలంగానే ఉన్నాయని చెప్పారు.ఈ ఏడాది ప్రామాణిక సూచీలు ఇప్పటివరకూ 12 శాతం మేర పడిపోయిన విషయం తెలిసిందే. విదేశీ మదుపర్లు దేశీ మార్కెట్ల నుంచి నిధులు భారీగానే వెనక్కు తీసుకున్నారు. ఇది ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద రిస్క్‌ల్లో ఒకటని మంత్రి సీతారామన్ తెలిపారు. 'ఏఐ వల్ల యూఎస్ వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయి. లేకపోతే ఇవి వివిధ దేశాల్లోని వివిధ రంగాల వైపు మళ్లేవి. ఇది కాస్త ఆందోళన కలిగించేదే' అని అన్నారు. ఒక వేళ ఏఐ బూమ్‌లో ఒడుదొడుకులు వస్తే భారత్ మార్కెట్ భద్రంగా ఉంటుందని చెప్పారు. సెమీకండక్టర్ వంటి అత్యాధునిక రంగాల్లో భారత్ ఎంతమాత్రం వెనుకంజలో లేదని మంత్రి చెప్పారు.

మంత్రులతో కమిటీ

కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం,

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ

తెలంగాణ మంజీరా అక్టోబరు 19

ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత..

ప్రభుత్వానికి హెచ్చరిక

నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

తెలంగాణ మంజీరా అక్టోబరు 19

తెలం గాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడ తామని హెచ్చరించారు.కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు.. 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే!

మొదటిపేజీ తరువాయి

దీంతో పార్టీకి అందిన మొత్తం విరాళాల్లో అర్జున వాటా 60 శాతానికి పైగా ఉంది. టీవీకేకు అత్యధికంగా విరాళం ఇచ్చిన వ్యక్తిగా ఆయన నిలిచారు. ఈ ఇద్దరి విరాళాలతో పాటు మరో రెండు విరాళాలు కూడా పార్టీకి అందాయి. తూత్తుకుడి జిల్లా లయన్స్ టౌన్‌లో ఉన్న స్నో షో సంస్థ రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇచ్చింది. అదే చిరునామాలో నమోదైన స్నో ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ సంస్థ కూడా మరో రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందించింది. ఓవరాల్ గా ఈ నాలుగు విరాళాల మొత్తం రూ.13.3 కోట్లుగా ఉంది.ఇదిలా ఉండగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో అన్నాడీఎంకే సుమారు రూ.161.35 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందుకున్నట్లు ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. ఇందులో టైగర్ అసోసియేట్స్ సంస్థ రూ.135 కోట్లతో అతిపెద్ద విరాళదారుగా నిలిచింది.డీఎంకేకు ఇదే ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.191.19 కోట్ల విరాళాలు అందాయి. ఆ పార్టీకి కూడా టైగర్ అసోసియేట్స్ అత్యధికంగా రూ.125 కోట్లు ఇచ్చింది. కోల్‌కతాకు చెందిన ఈ లాటరీ సంస్థకు, తమిళనాడు లాటరీ వ్యాపారవేత్త శాంటియాగో మార్టిన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నట్లు కంపెనీ రికార్డులు సూచిస్తున్నాయి. ఆ సంస్థలో నియమిత భాగస్వామిగా ఉన్న సుబ్బయన్ నాగరాజన్.. మార్టిన్‌కు చాలాకాలంగా వ్యాపార సహచరుడిగా ఉన్నట్లు సమాచారం.

మెరుగుపడిన ఆరోగ్యం..

మొదటిపేజీ తరువాయి

ఆస్పత్రి నుంచి ఎల్‌కే అద్వానీ డిశ్చార్జ్

తెలంగాణ మంజీరా అక్టోబరు 19

న్యూఢిల్లీ: బీజేపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ(ఆరోగ్యం మెరుగుపడింది. దీంతో ఆయన్ను ఢిల్లీలోని ఇంద్రప్రస్థ ఆస్పత్రి నుంచి సోమవారం డిశ్చార్జ్ చేశారు. ఛాతి ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన్ను అక్టోబర్ 16వ తేదీన ఆస్పత్రిలో చేర్పించారు. అక్టోబర్ 19వ తేదీన ఆస్పత్రి చేసిన ప్రకటన ఆధారంగా.. న్యూరాలజీ డాక్టర్ వినీత్ సూరీ పర్యవేక్షణలో అద్వానీ చికిత్స పొందారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.98 ఏళ్ల అద్వానీని శుక్రవారం రాత్రి 7.30 నిమిషాలకు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పల్మోనరీ శాఖలో ఆయన్ను అడ్మిట్ చేశారు. డాక్టర్ల బృందం ఆయన్ను అబ్జర్వేషన్‌లో పెట్టారు. వైద్య పరీక్షలు చేశారు. ఇటీవల కాలంలో అద్వానీ తరుచూ ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. వయసు రీత్యా ఆరోగ్య సమస్యలతో ఈ ఏడాది మే నెలలో అపోలో ఆస్పత్రిలో చేరారు. డిశ్చార్జ్ కావడానికి ముందు ఆయన కొన్ని రోజుల పాటు ఆస్పత్రిలో ఉన్నారు. డిసెంబర్ 2024లో ఇంద్రప్రస్థ అపోలో ఆస్పత్రిలోని ఐసీయూలో అడ్మిట్ అయ్యారు. న్యూరాలజిస్ట్ సమక్షంలో అప్పుడు ఆయన ట్రీట్మెంట్ జరిగింది. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం నిలకడ కావడంతో డిశ్చార్జ్ చేశారు.

నెక్కొండ శివారులో పోలీసుల మెరుపు దాడి.. పేకాట స్థావరంపై ఉక్కుపాదం!

ఆరుగురు పేకాటరాయుళ్ల పట్టివేత-నాలుగు బైకులు, 16,650 రూపాయలు నగదు స్వాధీనం- నెక్కొండ సిఐ ఫణిధర్, ఎస్సై శ్రావణ్ కుమార్

నెక్కొండ 19 అక్టోబర్ తెలంగాణ మంజీరా

నెక్కొండ మండల శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు నెక్కొండ సీఐ ఫణిధర్ తమ సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించి ఆరుగురిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. సిఐ ఫణిధర్ తెలిపిన వివరాల మేరకు మండల శివారులో పేకాట ఆడుతున్నట్టు సమాచారంతో పేకాట ఆడుతున్న స్థావరంపై మెరుపు దాడి నిర్వహించి ఆరుగురిని పట్టుకున్నామని తెలియజేశారు. కాగా వారి వద్ద నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు 16,650 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పోలీసుల అదుపులో ఆ ఆరుగురు:పోలీసులు పట్టుకున్న వారిలో గుగులోతు వెంకటేశ్వర్లు, పరకాల వెంకటమల్లు, తాడేం రామచంద్రు, మూసిని శ్రీనివాస్, తేజావత్ మురళి, భూక్య ప్రతాప్ ఉన్నారు.పేకాటపై పోలీసుల నిఘా:అక్రమ పేకాట కార్యకలాపాలపై అందిన సమాచారంతో పోలీసులు తక్షణమే స్పందించి దాడి నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిఘా కొనసాగిస్తూ, సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవడంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ ఘటనలో నాలుగు బైకులు, 16,650 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఫణిధర్ తెలియజేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవనే సందేశాన్ని ఈ దాడి స్పష్టంగా తెలియజేస్తోంది.

జైత్రం తండాలో దుర్గాదేవి పూజా లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 19 అక్టోబర్ (తెలంగాణ మంజీరా)

ఉట్నూర్ మండలం జైత్రం తండాలో నిర్వహించిన దుర్గాదేవి పూజా కార్యక్రమానికి ఖానాపూర్ శాసనసభ్యులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలనిఆకాంక్షించారు.అనంతరం చిన్నారులు, మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు. ఎమ్మెల్యే గారు గ్రామస్తులతో కలిసిమెలిసి వేడుకల్లో పాల్గొనడంతో జైత్రం తండాలో పండుగ వాతావరణం నెలకొంది.
అనంతరం ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, దాని వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలను వివరించారు. అలాగే జైత్రం తండాలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తుల ద్వారా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరశురాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆడే రాజేశ్వర్, శంకర్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.

స్టాక్ మార్కెట్‌లో లాభాల తగ్గుదల అందుకే: మంత్రి నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆ బాండ్లను అత్యధికంగా కొనుగోలు చేసిన సంస్థగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సంస్థ నిలిచింది. పథకం రద్దు తర్వాత బహిర్గతమైన వివరాల ప్రకారం.. ఈ సంస్థ ఎన్నికల బాండ్ల ద్వారా డీఎంకేకు రూ.509 కోట్ల విరాళాలు అందించింది.

ఓఐసీ తీర్మానాలను తీవ్రంగా ఖండించిన భారత్

తెలంగాణ మంజీరా అక్టోబరు 19 మొదటిపేజీ తరువాయి

ఇంటర్నెట్ డెస్క్: ఇరాక్‌లోని బాగ్దాద్‌లో జరిగిన ఇస్లామిక్ సహకార సంస్థ (ఓఐసీ) విదేశీ మంత్రుల మండలి సమావేశంలో జమ్మూ కశ్మీర్‌పై ఆమోదించిన తీర్మానాన్ని భారత్ తీవ్రంగా తిరస్కరించింది. పాకిస్థాన్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓఐసీ వేదికను దుర్వినియోగం చేస్తోందని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీజూూ) స్పష్టం చేసింది. ఐఓసీ సంస్థ ద్వారా చేస్తోన్న ప్రకటనలు దురుద్దేశపూరితంగా, పక్షపాత ధోరణితో, పూర్తిగా అవాస్తవంగా ఉన్నాయని కేంద్ర ఎంఈఏ పేర్కొంది.భారత అంతర్గత విషయాలపై మాట్లాడే ఎలాంటి అర్హత ఓఐసీకి లేదని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తేల్చిచెప్పింది. జమ్మూ కశ్మీర్, లడఖ్‌లు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమని, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలతో ఈ వాస్తవాన్ని మార్చలేమని స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పర్యాటకం, కనెక్టివిటీ పెరిగి అపూర్వమైన ఆర్థిక వృద్ధి నమోదవుతోందని గుర్తుచేసింది.మరోవైపు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) పాక్ ప్రభుత్వం పౌరులపై అణచివేత ధోరణి అవలంబిస్తోందని ఎంఈఏ వెల్లడించింది. మహిళలు, పిల్లలని కూడా చూడకుండా హింసకు పాల్పడుతూ ప్రాణాలు తీస్తోందని భారత్ మండిపడింది. మీడియాపై ఆంక్షలు విధించి ఈ అక్రమాలను ఎంత కప్పిపుచ్చాలని చూసినా వాస్తవాలు దాగిపోవని పేర్కొంది. పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణలో ఉన్న భూభాగాలను ఖాళీ చేయడం, సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వకుండా ఉండటమే కశ్మీర్‌కు సంబంధించి ఇక మిగిలిన ఏకైక కర్తవ్యమని భారత్ స్పష్టం చేసింది.

బతుకమ్మలో వయ్యారిభామ.. ప్రకృతికి ముప్పు తెచ్చే అలంకరణా

పూల పండుగలో కలుపు మొక్కకు చోటెందుకు? పర్యావరణ పరిరక్షణపై చర్చకు దారితీస్తున్న వయ్యారిభామ వినియోగం

నెక్కొండ 19 అక్టోబర్ తెలంగాణ మంజీరా

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా.. ప్రకృతి ఆరాధనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగలో రకరకాల రంగురంగుల పూలు కనువిందు చేస్తాయి. పూల పరిమళాలు, ఆడపడుచుల ఆటపాటలు, సంప్రదాయబద్ధమైన అలంకరణలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటుతాయి. అయితే, ఈ పూల పండుగలో ప్రకృతికి హాని కలిగిస్తుందని భావిస్తున్న వయ్యారిభామ కలుపు మొక్కను అలంకరణ కోసం వినియోగించడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్న ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఆలోచింపజేస్తోంది.అందానికి ఆకర్షణ.. పర్యావరణానికి ఆందోళన!:పంట పొలాలు, బీడు భూములు, రహదారుల పక్కన విస్తారంగా పెరిగే వయ్యారిభామ మొక్క ఇతర వృక్షజాతుల పెరుగుదలకు ఆటంకం కలిగించే ఆక్రమణ స్వభావం కలిగిన కలుపు మొక్కగా గుర్తింపు పొందింది. దీని వేగవంతమైన వ్యాప్తి వ్యవసాయ భూముల్లో కలుపు సమస్యను పెంచడంతోపాటు స్థానిక వృక్షజాతుల మనుగడపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఈ మొక్క పుప్పొడి కొందరిలో అలర్జీ, శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులను కలిగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పర్యావరణానికి హానికరమని భావించే ఈ మొక్కను బతుకమ్మ అలంకరణలో ఉపయోగించడం వల్ల దాని వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందా? లేక దానిని మరింత ప్రోత్సహించినట్లవుతుందా? అనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. అయితే, అలంకరణలో ఉపయోగించడం ఒక్కటే మొక్క వ్యాప్తికి ప్రధాన కారణమని చెప్పలేం. దాని విత్తనాలు చెల్లాచెదురుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. బతుకమ్మ అంటే కేవలం పూలను పేర్చి పూజించడం మాత్రమే కాదు.. ప్రకృతిని గౌరవించడం, పర్యావరణంతో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పడం కూడా. అలాంటి పండుగలో ప్రకృతి సమతుల్యతకు విఘాతం కలిగించే మొక్కల విషయంలో అప్రమత్తంగా ఉండటం అవసరమని పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. స్థానికంగా లభించే సంప్రదాయ పూలకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు పర్యావరణానికి మేలు చేసే పూల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.అవగాహనే పరిష్కారం.. బాధ్యతగా వ్యవహరించాలి!: వయ్యారిభామ వంటి ఆక్రమణ స్వభావం కలిగిన కలుపు మొక్కల గుర్తింపు, వాటి వల్లకలిగే నష్టాలు, నియంత్రణ చర్యలపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. వ్యవసాయ శాఖ అధికారులు, పర్యావరణ నిపుణులు, స్థానిక సంస్థలు ప్రజలకు సరైన సూచనలు అందించాలి. మొక్కలను తొలగించే సమయంలోనూ వాటి విత్తనాలు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి. పూలతో ప్రకృతిని పూజించే బతుకమ్మలో ప్రకృతికి ముప్పు కలిగించే మొక్కల విషయంలోనూ అంతే బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది. సంప్రదాయాన్ని కాపాడుకుంటూనే పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. బతుకమ్మ అందంగా ఉండాలి.. ప్రకృతి ఆరోగ్యంగా ఉండాలి.. భావితరాలకు పచ్చని పర్యావరణం అందాలి!

ఈ దసరా ప్రజల జీవితాల్లో నూతన విజయాలు నింపాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో

తెలంగాణ మంజీరా అక్టోబర్ 19.

కొత్తగూడెం ఈ దసరా పర్వదినం ప్రజల జీవితాల్లో నూతన విజయాలను నింపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ఆకాంక్షించారు. విజయదశమిని పురస్కరించుకుని ఆయన ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. చెడుపై సాధించిన విజయానికి నిదర్శనంగా జరుపుకునేది విజయదశమి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో తులతూగాలన్నారు. ప్రజలంతా ఐఖ్యమత్యంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని కోరారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

తెలంగాణ మంజీరా అక్టోబరు 19 మొదటిపేజీ తరువాయి

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు.కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది.తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది.నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

దక్షిణాఫ్రికాలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

మొదటిపేజీ తరువాయి

ఈ రంగంలో భారత్ భారీగా పెట్టుబడులు పెడుతోందని అన్నారు.విదేశీ పెట్టుబడులు తరలిపోతున్నప్పటికీ దేశీ మదుపర్లు మాత్రం తమ పెట్టుబడులను మార్కెట్‌లలోకి మళ్లిస్తున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ప్రకారం, 2021 మొదలు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి నెలనెలా నికరంగా పెట్టుబడులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఏఐలోకి పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. అయితే, ఏఐయేతర మార్కెట్స్‌లో భారత్‌కు ప్రాధాన్యం పెరిగింది. ఇక ఆధునిక సాంకేతికతకు కేంద్రంగా ఉన్న తైవాన్, దక్షిణ కొరియాలో కూడా పెట్టుబడులు పెరుగుతున్నాయి.

ప్రీమియర్ లీగ్ విజేత చింతల సింగంరాష్ట్ర స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలి

-రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్ అక్టోబర్-19 తెలంగాణ మంజీరా

కాంగ్రెస్ పార్టీ యువ నేత ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ పోటీలను గత పది రోజుల నుండి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా నిర్వహించగా, సోమవారం ఫైనల్ మ్యాచ్ కావడంతో సుల్తానాబాద్ కు చెందిన చింతల సింగం విజేతగా నిలువగా ఎలిగేడు ఈగల్ రెండవ స్థానంలో నిలవగా మొదటి విజేతకు లక్ష రూపాయలు ప్రోత్సాహక బహుమతి తో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతిని ఎలిగేడు ఈగల్ టీంకు యాభై వేల నగదు ప్రోత్సాహకం తో పాటు మెమొంటో అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,అంతకుముందు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు,బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలోని టీం భారీ ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారీ బాణాసాంచ పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాణించాలని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, సుల్తానాబాద్ మొదటి నుండి క్రీడలకు పుట్టినిల్లు అని, క్రీడలకు తన ప్రోత్సాహం ఉంటుందని ప్రభుత్వం కూడా క్రీడలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు తల క్రిందలు అవుతాయని, అత్యుత్సాహం ప్రదర్శించడం వల్ల ఓటమిపాలు అవుతారని సూచించారు. సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు అని క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని రాష్ట్ర స్థాయి ప్రీమియర్ లీగ్ లో రాణించాలని దానికి తన సహకారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, కౌన్సిలర్ లు , పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ప్రజలకు కూనంనేని దసరా శుభా కాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తెలంగాణ మంజీరా అక్టోబర్ 19.

కొత్తగూడెం చెదు పై సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొతగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన ప్రజలకు దసరా శు భాకాంక్షలు తెలిపారు. దశరా పర్వదినం ప్రతీ ఇంటా ఆనందం ఆయురారోగ్యాలు సిరి సంపదులు నింపాలన్నారు. ప్రజంతా ఐఖ్యమత్యంతో సోదరభావంతో ముందుసు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన ఆయన ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దశరా పర్వదినం ప్రతీ ఇంటా ఆనందం ఆయురారోగ్యాలు సిరి సంపదులు నింపాలన్నారు. ప్రజంతా ఐఖ్యమత్యంతో సోదరభావంతో ముందుసు సాగాలని పిలుపునిచ్చారు.

దసరా శుభాకాంక్షలు

సంగారెడ్డి,తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా, పట్టణ ప్రజలకు శాలిని అపార్ట్‌మెంట్ డ్రీమ్స్ సర్వీస్ అధినేత ఆర్. మధు గౌడ్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపదగా వర్ధిల్లాలని, ఆర్ మధు గౌడ్ బతుకమ్మ దసరా దీపావళి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన బతుకమ్మ సంబరాలు దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు

-జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ -దసరా వేడుకలకు సిద్దమైన అంబేద్కర్ స్టేడియం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సద్దుల బతుకమ్మ పండుగ సంబురాలు ముగిశాయి. ఇక దసరా ఉత్సవాల సందడి మొదలైంది. బతుకమ్మ వేడుకలతో పూల పరిమళాలు వెదజల్లిన పట్టణం ఇప్పుడు విజయదశమి వేడుకలకు ముస్తాబవుతోంది. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా ముగియగా అంబేద్కర్ స్టేడియంలో దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కింది బజార్ చెరువు కట్టపై ఎనిమిది టన్నుల పూలతో ఏర్పాటు చేసిన 32 అడుగుల మహా బతుకమ్మ, ఆరు వేదికలపై మహిళల ఆటపాటలు, కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది మహిళల సందడితో బతుకమ్మ సంబురాలు ముగిశాయి.

దసరా ఏర్పాట్లపై జగ్గారెడ్డి ప్రత్యేక దృష్టి

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న దసరా వేడుకల ఏర్పాట్లను సోమవారం రాత్రి జగ్గారెడ్డి స్వయంగా పరిశీలించారు. స్టేడియం అంతటా

కలియతిరుగుతూ వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, ప్రేక్షకుల సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన వేదిక ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు వివరించారు. సామాన్య ప్రజలు సైతం కార్యక్రమాలను సౌకర్యవంతంగా వీక్షించేలా సీటింగ్ ఉండాలని సూచించారు. బతుకమ్మ సంబురాలతో ఇప్పటికే పండుగ శోభను సంతరించుకున్న పట్టణంలో దసరా వేడుకలను సైతం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బతుకమ్మ పాటల సందడి ముగిసిన వెంటనే విజయదశమి వేడుకల హడావుడి మొదలవడంతో పట్టణంలో పండుగ వాతావరణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు జార్జ్, బొంగుల రవి,కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీహరి, బెస్త నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయ దశమి పండుగ శు భాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా

అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

-సాకి చెరువు కట్టపై బతుకమ్మలతో మహిళల ఆట పాట -ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

-బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

వేలాదిమంది మహిళలు పాల్గొనగా, బతుకమ్మ పాటలు, జానపద ప్రదర్శనలతో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. సాకి చెరువు కట్ట వద్ద బతుకమ్మ లతో మహిళలు ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

కంది మండల పరిధిలోని జుల్కల్ గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ మహ్మద్ జూబేర్ విజయ దశమి (దసరా) పండు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపదగా వర్ధిల్లాలని, బతుకమ్మ దసరా దీపావళి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

దసరా పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విజయ దశమి (దసరా) పండు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపదగా వర్ధిల్లాలని, బతుకమ్మ దసరా దీపావళి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఆ భగవంతుడు దివేనలు ఎల్లప్పుడు ఉండాలని కొరుకున్నారు.



పట్టణ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సంగారెడ్డి పట్టణ ప్రజలకు కౌన్సిలర్ దశరత్ రెడ్డి విజయ దశమి (దసరా) పండు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపదగా వర్ధిల్లాలని, బతుకమ్మ దసరా దీపావళి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ దసరా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

దసరా పండుగ శుభాకాంక్షలు
మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సంగారెడ్డి పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ విజయ దశమి (దసరా) పండు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపదగా వర్ధిల్లాలని, బతుకమ్మ దసరా దీపావళి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఆ భగవంతుడు దివేనలు ఎల్లప్పుడు ఉండాలని కొరుకున్నారు.

తూప్రాన్‌లో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు!

-పెద్ద చెరువు కట్టపై విరబూసిన రంగురంగుల పూల బతుకమ్మలు-బతుకమ్మ పాటలతో మార్మోగిన పట్టణం..

-ఆడపడుచుల ఆటపాటలతో పండుగ శోభ-సంప్రదాయబద్ధంగా బతుకమ్మల నిమజ్జనం..-పోలీసుల పటిష్ట బందోబస్తు

తూప్రాన్, అక్టోబర్ 19. తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తూప్రాన్ పట్టణంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు పట్టణంలో పండుగ శోభను సంతరించుకున్నాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళల కోలాటాలు, సంప్రదాయ బతుకమ్మ పాటలతో పట్టణమంతా సందడిగా మారింది. ముఖ్యంగా పెద్ద చెరువు కట్టపై జరిగిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం నుంచే మహిళలు తమ ఇళ్లలో వివిధ రకాల సీజనల్ పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో పేర్చిన బతుకమ్మలు పూల సోయగాలతో కనువిందు చేశాయి. కొత్త చీరలు ధరించి, సంప్రదాయ ఆభరణాలతో ముస్తాబైన ఆడ పడుచులు తమ ఇళ్ల ముందు బతుకమ్మలను ఏర్పాటు చేసి, భక్తి భావంతో పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి బతుకమ్మలను తీసుకొని ఊరేగింపుగా పెద్ద చెరువు కట్టకు చేరుకున్నారు.

పూల పండుగకు పెద్ద చెరువు కట్ట వేదిక

పెద్ద చెరువు కట్టపై మహిళలు తమ బతుకమ్మలను వరుసగా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతమంతా రంగురంగుల పూల వనంలా కనిపించింది. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా చేరిన మహిళలు సంప్రదాయ పాటలను ఆలపిస్తూ లయబద్ధంగా అడుగులు వేస్తూ ఆడిపాడారు. ఒకవైపు బతుకమ్మ పాటల మధుర స్వరాలు, మరోవైపు మహిళల కేరింతలు, చప్పట్లతో పెద్ద చెరువు పరిసరాలు మార్మోగాయి. చిన్నారులు, యువతులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు ఒకచోట చేరి బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, పూల ప్రాధాన్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంప్రదాయాలను మహిళలు ఘనంగా చాటిచెప్పారు.

సంప్రదాయబద్ధంగా బతుకమ్మల నిమజ్జనం

ఆటపాటల అనంతరం సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు బతుకమ్మలను తీసుకొని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. గంగమ్మ ఒడిలో బతుకమ్మలను సాగనంపుతూ తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగింపు పలికారు.

పోలీసుల పటిష్ట బందోబస్తు

సద్దుల బతుకమ్మ వేడుకలకు మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిం ావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బతుకమ్మ నిమజ్జనానికి వెళ్లే ప్రధాన రహదారులు, చెరువు పరిసరాల్లో తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలను పర్యవేక్షిస్తూ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

ప్రముఖుల హాజరు

ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి, కౌన్సిలర్లు బొడ్డు రాధా శ్రీనివాస్, బొడ్డు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ నాయక్, సత్యలింగం, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మహిళలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలతో తూప్రాన్ పట్టణం పూల సౌందర్యంతో, సంప్రదాయ కళలతో, ఆడపడుచుల ఆనందోత్సాహాలతో కళకళలాడింది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో బతుకమ్మ పండుగ ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పింది.

విజయ దశమి పండుగ శుభాకాంక్షలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా, పట్టణ, గ్రామాల ప్రజలకు రవి ముదిరాజ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంపదగా వర్ధిల్లాలని ఎన్ ఎం ఆర్ యువసేన జహీరాబాద్ డివిజన్ ఇంచార్జీ రవి ముదిరాజ్ బతుకమ్మ, దసరా, దీపావళి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి: తెలంగాణ మంజీరా న్యూస్ :

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ గారు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీలోని బతుకమ్మ కుంట పార్కులో సరస్వతి ఆహ్వానం మేరకు, కేపీహెచ్‌బీలో రంగమోనా మరియు అరవింద్ రెడ్డి ఆహ్వానం మేరకు, బాలాజీనగర్‌లో రాజేష్ గౌడ్ ఆహ్వానం మేరకు, అల్లాపూర్‌లో లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బండి రమేష్ గారులి పాల్గొన్నారు. అలాగే వివేకానంద నగర్ కాలనీలో వేముల సత్యం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించి, బతుకమ్మ ఆడిన మహిళలకు ప్రైజ్ మనీ అందజేశారు. బేగంపేటలో శృంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మను పేర్చి, ప్రకృతిని ఆరాధిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు అని తెలిపారు. మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ నాయకులు, డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో రక్త దానం చేయాలి

-విలువైన ప్రాణాలను కాపాడాలి

-రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు కొత్తగంగారెడ్డి

చొప్పదండి. అక్టోబర్ 19:తెలంగాణ మంజీరా న్యూస్

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్ప మహాదానమని చొప్పదండి రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు కొత్త గంగారెడ్డి అన్నారు. పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారంరెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కొత్త గంగారెడ్డి అధ్యక్షతన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరంలో రెడ్డి యువజన సంఘం కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు 30 మంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. సంఘం అధ్యక్షులు కొత్త గంగారెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. సామాజిక సేవలో భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి సహకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు సంఘం కమిటీ సభ్యులకు రక్తదాతలందరికి రెడ్డి యువజన సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా ప్రజాసేవ, యువత అభ్యున్నతి సమాజ సంక్షేమమే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి మెడికల్ ఆఫీసర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

చెడు పై విజయం సాధించినందుకు...
విజయదశమి

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ వేముల ప్రశాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై గెలిచిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ చెడును విడనాడి, మంచిని ఆచరిస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ పండుగ పర్వదినాన జిల్లా ప్రజలందరికీ అన్ని రంగాల్లో విజయం చేకూరాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య విజయదశమి పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.